# 8

# అవివేక బంధుత్వములను చేసుకొనిన రాజు

## యూదా రాజైన యెహోషాపాతు

## (1 రాజులు 22:41-43)

ఈ హరించిపోతున్న లోకంలో సమాధానకర్తలుగా ఉండగోరు అనేకులు, ఇతరులు వివిధ మతాభ్యాసాలు కలవారని వారితో వ్యవహరించేటప్పుడు పక్షపాతంతో కాక సహృద్భావముతో వ్యవహరించినప్పుడు ఉన్నత బహుమానం పొందు లక్షణాలు గోచరిస్తాయి. అలాంటి విలువలు ఉన్నతమైనవిగా కనిపిస్తాయి; అయినప్పటికి, భక్తిహీనులను ఎదుర్కొనునప్పుడు దేవుని ప్రజలు ఉపేక్షించకుండునట్లు ఇక్కడొక క్రమమున్నది. యెహోషాపాతు కథద్వారా సత్యము ఉదహరించబడినది, ఎంతో మంచి వాడైన రాజు తన అవివేక, అపవిత్ర బంధుత్వముతో యూదా రాజ్యముపైకి దుఃఖాన్ని తీసుకువచ్చాడు.

### యెహోషాపాతు మంచి రాజు

యూదాలో ప్రాముఖ్యమైన పునరుద్ధరణ ప్రారంభించిన యెహోషాపాతు మంచి రాజుగా పరిచయం చేయబడ్డాడు. ఎడ్విన్ ఆర్. థియేల్ ప్రకారము, తన తండ్రియైన ఆసాకు “పాదములో జబ్బు పుట్టినందున” (1 రాజులు 15:23బి; 2 దినవృత్తాంతములు 16:12), యెహోషాపాతు అతనితో కలిసి మూడు నాలుగు సంవత్సరముల పరిపాలనను పంచుకొన్నాడు.[1] మొదటి రాజులు గ్రంథం యెహోషాపాతు రాజాయెను (15:24) అని చెప్పిన తరువాత, అతడు ప్రతి విషయములోను ఏది సరియైనదో దాని చేసెనని గ్రంథము కొనసాగిస్తుంది:

> ఆసా కుమారుడైన యెహోషాపాతు ఇశ్రాయేలు రాజైన అహాబు ఏలుబడిలో నాలుగవ సంవత్సరమందు యూదాను ఏలనారంభించెను. యెహోషాపాతు ఏలనారంభించినప్పుడు అతడు ముప్పదియైదేండ్ల వాడై యెరూషలేములో యిరువది యైదేండ్లు ఏలెను; అతని తల్లి పేరు అజూబా, ఆమె షిల్హీకుమార్తెయై యుండెను. *అతడు తన తండ్రియైన ఆసా యొక్క మార్గములన్నిటిని అనుసరించి, యెహోవా దృష్టికి అనుకూలముగా ప్రవర్తించుచువచ్చెను.* అయితే ఉన్నత స్థలములను తీసివేయలేదు, ఉన్నత స్థలములలో జనులు ఇంకను బలులు అర్పించుచు ధూపము వేయుచునుండిరి (1 రాజులు 22:41-43; నొక్కి చెప్పినది నాది).

యెహోషాపాతు సన్మార్గాల గురించి 2 దినవృత్తాంతములు విస్తృతంగా వివరిస్తుంది. 17:3-5లో ఇలా చదువుతాము:

> యెహోవా అతనికి సహాయుడై యుండగా యెహోషాపాతు తన తండ్రియైన దావీదు ప్రారంభదినములలో నడచిన మార్గమందు నడచుచు బయలు దేవతను ఆశ్రయింపక తన తండ్రి దేవుని ఆశ్రయించుచు, ఇశ్రాయేలు వారి చర్యలను వెంబడింపక ఆయన

> ఆజ్ఞల ననుసరించి నడిచెను. కాబట్టి యెహోవా అతనిచేత రాజ్యమును స్థిరపరచెను, యూదావారందరును యెహోషాపాతుకు పన్ను ఇచ్చుచుండిరి, అతనికి ఐశ్వర్యము ఘనతయు మెండుగా కలిగెను. (2 దినవృత్తాంతములు 20:31–33 కూడ చూడుము.)

దేవుని యందలి అతని ఆసక్తి కొలది, ప్రజలను తిరిగి దేవునియొద్దకు తీసుకొని వచ్చుటకు అనేక పునరుద్ధరణ కార్యక్రమములు చేపట్టెను.

**యెహోషాపాతు పునరుద్ధరణలు**

*అతడు విగ్రహములను తొలగించెను.* "యెహోవా మార్గముల యందు నడచుకొనుటకై అతడు తన మనస్సును దృఢపరచుకొనినవాడై ఉన్నత స్థలములను దేవతాస్తంభములను యూదాలో నుండి తీసివేసెను" (2 దినవృత్తాంతములు 17:6). తన పరిపాలన కొనసాగుతూ ఉండగా అతడు తిరిగి నిర్మింపబడిన ఉన్నత స్థలములను తొలగింపలేదనునది స్పష్టము.

*అతడు దేవుని ధర్మశాస్త్రాన్ని బోధించాడు.* ధర్మశాస్త్రము ప్రజలకు బోధింపబడునట్లు అతడు ఏర్పాటు చేశాడు. ధర్మశాస్త్రము బోధించుటకై అతడు పెద్దలను నియమించాడు, "వారు యెహోవా ధర్మశాస్త్ర గ్రంథమును చేత పుచ్చుకొని యూదావారి మధ్య ప్రకటన చేయుచు, యూదా పట్టణములన్నిటను సంచరించుచు జనులకు బోధించిరి" (2 దినవృత్తాంతములు 17:7–10).

*అతడు న్యాయపద్ధతిని పునరుద్ధరించెను.* అతడు ప్రజలపై న్యాయాధిపతులను నిర్ణయించి, న్యాయమైన తీర్పులు తీర్చునట్లు వారిని హెచ్చరించెను:

> మరియు అతడు ఆ యా పట్టణములలో, అనగా దేశమందు యూదా వారున్న బురుజులుగల పట్టణములన్నిటిలో న్యాయాధిపతులను నిర్ణయించి వారికీలాగు ఆజ్ఞాపించెను. – మీరు యెహోవా నియమమును బట్టియేగాని మనుష్యుల నియమమును బట్టి తీర్పు తీర్చవలసిన వారు కారు; ఆయన మీతో కూడ నుండును గనుక మీరు తీర్చు తీర్పు బహు జాగ్రత్తగా చేయుడి; యెహోవా భయము మీమీద ఉండనుగాక; హెచ్చరికగనుండి తీర్పు తీర్చుడి; మన దేవుడైన యెహోవా యందు దౌష్ట్యము లేదు, ఆయన పక్షపాతి కాడు, లంచము పుచ్చుకొనువాడు కాడు (2 దినవృత్తాంతములు 19:5–7).

*అతడు దేవునిపై ఆధారపడెను.* యూదా మోయాబీయులు, అమ్మోనీయులు మరియు ఇతరుల ద్వారా ముట్టడింపబడుచుండగా అతడు దేవునికి ప్రార్థించాడు. అతడు దేవుని సహాయాన్ని అర్థిస్తూ యూదా ప్రజలందరూ సంపూర్తిగా దేవునిపై ఆనుకొనునట్లు నిర్ణయించాడు: "మా దేవా, నీవు వారికి తీర్పు తీర్చవా? మా మీదికి వచ్చు ఈ గొప్ప సైన్యముతో యుద్ధము చేయుటకును మాకు శక్తి చాలదు; ఏమి చేయుటకును మాకు తోచదు; నీవే మాకు దిక్కు అని ప్రార్థన చేసెను" (2 దినవృత్తాంతములు 20:12). తత్ఫలితంగా అతడు దేవుని యొద్దనుండి అనుకూల ప్రతిస్పందన పొందాడు: "... ఈ గొప్ప సైన్యమునకు మీరు భయపడకుడి, జడియకుడి, ఈ యుద్ధము మీరు కాదు దేవుడే జరిగించును" (2 దినవృత్తాంతములు 20:15బి). యెహోషపాతు సైన్యము యుద్ధమునకు వెళ్లుచుండగా, అతడు మొదట, "యెహోవాను స్తుతించుటకు గాయకులను ఏర్పరచి, వారు పరిశుద్ధాలంకారములు ధరించి ... స్తోత్రము చేయుటకు వారిని నియమించెను" (2 దినవృత్తాంతములు 20:21) వీరు సైన్యము ముందర యెహోవాను స్తుతిస్తూ నడిచారు. ఇది దేవుని యందు యెహోషాపాతు విశ్వాసమును,

అతడు దేవునిపై ఆధారపడుటను తెలియజేస్తుంది. యుద్ధములో చివరకు తేలిన ఫలితము, "వారు పాడటకును స్తుతించుటకును మొదలు పెట్టగా ... యూదా శత్రువులు ఒకరినొకరు చంపుకొన్నారు" (2 దినవృత్తాంతము 20:22, 23).

## యెహోషాపాతు యొక్క బహుమానము

యెహోషాపాతు దేవుని చిత్తాన్ని నెరవేర్చుట వలన, దేవుడతనిని అత్యధికంగా దీవించుట ద్వారా ప్రతిఫలమిచ్చాడు. యూదా చుట్టూ ఉండు దేశములు యెహోవాకు భయవడుట వలన "యెహోషాపాతుతో యుద్ధము చేయకుండిరి" (2 దినవృత్తాంతములు 17:10). వారిలో కొందరు యూదా రాజైన యెహోషాపాతుకు కానుకలు, పన్నులు చెల్లించుటవలన, అతడు పట్టణములను కట్టించి, గొప్ప సైన్యాన్ని ఏర్పాటు చేసుకొన్నాడు (2 దినవృత్తాంతములు 17:11, 13–19). దేవుడు మోయాబీయులు మీద, అమ్మోనీయుల మీద విజయాన్నిచ్చాడు, దాని గూర్చి మనమిలా చదువుతాము,

> ఇశ్రాయేలీయుల శత్రువులతో యెహోవా యుద్ధము చేసెనని దేశముల రాజ్యముల వారందరును వినగా దేవుని భయము వారందరి మీదికి వచ్చెను. ఈ ప్రకారము అతని దేవుడు చుట్టునున్న వారిని జయించి అతనికి నెమ్మది ననుగ్రహింపగా యెహోషాపాతు రాజ్యము నిమ్మళముగా నుండెను (2 దినవృత్తాంతములు 20:29, 30).

అనగా, యెహోషాపాతు దేవుని చేత బహుగా దీవింపబడెను. యెహోషాపాతు దీవింపబడిన విధానాలను వివిధ వాక్యభాగాలు సంక్షేపించాయి: "అతనికి ఐశ్వర్యమును ఘనతయు మెండుగా కలిగెను," "యెహోషాపాతు అంతకంతకు గొప్పవాడై ..." (2 దినవృత్తాంతములు 17:5, 12ఎ; చూడుము 18:1ఎ).

## యెహోషాపాతు విషాదకరమైన బంధుత్వాన్ని ఏర్పరచుకొన్నాడు

యెహోషాపాతు మంచి రాజైనప్పటికి, అవివేక బంధుత్వము ఏర్పరచుకొనుట ద్వారా భయంకరమైన తప్పిదము చేశాడు. దానిని మొదటి రాజులు ఈ విధంగా వివరిస్తుంది: "యెహోషాపాతు ఇశ్రాయేలు రాజుతో సంధి చేసెను" (22:44). మరలా 2 దినవృత్తాంతములు దీనిని పొడగిస్తూ చదువరికిలా చెబుతుంది: మొదట "యెహోషాపాతు రాజై ఇశ్రాయేలు తన మీదికి రాకుండ తన రాజ్యమును బలపరచుకొనెను," మరియు "... తన తండ్రియైన ఆసా పట్టుకొనిన ఎఫ్రాయిము పట్టణములయందును (ఇశ్రాయేలు, ఉత్తర రాజ్యము) కావలి బలమును ఉంచ్చెను" (2 దినవృత్తాంతములు 17:1, 2; RSV). తరువాత యెహోషాపాతు దుష్టుడైన అహాబుతో వియ్యమందెను (2 దినవృత్తాంతములు 18:1). అతడు ఆహాబుతో వియ్యమందిన తరువాత సిరియనులతో యుద్ధము చేయుటకు అతనితో వెళ్ళెను. వారి సైన్యము ఓడింపబడి, ఆహాబు చంపబడ్డాడు (2 దినవృత్తాంతములు 18; 1 రాజులు 22).

పొరుగు దేశపు రాజుతో సంధి చేసుకొని సమాధాన పడుట యెహోషాపాతుకు మంచిదే అని మనం ఆలోచించవచ్చును. అయితే, దేవుడలా ఆలోచించలేదు. అతడు చేసిన దానిని బట్టి ప్రవక్తయైన యెహూ అతనిని నిందించాడు. సిరియ యుద్ధము నుండి యెహోషాపాతుకు తిరిగి వచ్చిన తరువాత, "... యెహూ అతనిని ఎదుర్కొనబోయి, రాజైన యెహోషాపాతుకు ఈలాగు ప్రకటన చేసెను – నీవు భక్తిహీనులకు సహాయము చేసి యెహోవా శత్రువులకు

స్నేహితుడవైతివి గదా?” (2 దినవృత్తాంతములు 19:2).

అతడు ఇశ్రాయేలు రాజైన అహజ్యాతో కూడ సంధి చేసుకొనెను. వారు కూడుకొని “తర్షీషునకు పోదగిన ఓడలను చేయింపవలెనని ... వారు ఎసోన్గెబెరులో ఆ ఓడలను చేయించిరి” (2 దినవృత్తాంతములు 20:35, 36). ప్రవక్తయైన ఎలీయెజెరు ఇలా చెబుతూ వారి ప్రణాళికను ఖండించెను, “నీవు అహజ్యాతో స్నేహము చేసుకొంటివి గనుక యెహోవా నీ పనులను భంగము చేయునని యెహోషాపాతు మీద ప్రవచన మొకటి చెప్పెను” (2 దినవృత్తాంతములు 20:37), ఆ రాజుల సంయుక్త కార్యం వైఫల్యం చెందింది.

అతని కుమారులలో ఒకనికి వివాహ ఏర్పాట్లు చేయుటలో, స్నేహాలను లేక సంబంధాలను ఎన్నుకొనుటలో యెహోషాపాతు తప్పులు ఒకటి కంటే మించిపోయాయి. (తరువాత ఈ పుస్తకములో కనుగొనబడే, “9వ శతాబ్దము ఇశ్రాయేలు, యూదా రాజ కుటుంబీకుల వారసత్వము మరియు అంతర్వివాహము” చార్టు చూడండి). యెహోషాపాతు కుమారుడు యెహోరాము, తరువాత యూదాకు రాజయ్యాడు. ఈ కుమారుని గూర్చి మనమీలా చదువుతాము, “ఇతడు ఆహాబు కుమార్తెను పెండ్లి చేసుకొని యుండెను. గనుక ఆహాబు కుటుంబీకులవలెనే ఇతడును ఇశ్రాయేలు రాజులు ప్రవర్తించినట్లు ప్రవర్తించుచు యెహోవా దృష్టికి చెడుతనము జరిగించెను” (2 రాజులు 8:18). యెహోరాము ఆహాబు కుమార్తెయైన అతల్యాను వివాహమాడినందున అతడు చెడ్డరాజయ్యాడు! ఆహాబుతో యెహోషాపాతు బంధుత్వము, ఆహాబు యెజెబెలు కుమార్తెతో ఇతని కుమారుని వివాహం ద్వారా ముద్రించబడినది[2] విభజింపబడిన రాజ్య చరిత్రలో ఈ రాజు, రాణి బహు భక్తిహీనులుగా ఉన్నారు. యూదాలో యెహోరాము చేసిన చెడుకు కారణం యెహోషాపాతు బంధుత్వమే.

యూదాలో యెహోరాము రాజైన తరువాత ఏమి జరిగింది? ఇశ్రాయేలీయులు ఇంతకు ముందే ఆహాబు యెజెబెలుల వలన బయలు యొక్క ఆరాధనతో నింపబడి యున్నారు; యెహోరాము రాజైన తరువాత యూదా కూడ బయలు ఆరాధన ద్వారా చెడిపోయారు. యెహోరాము మరణించిన తరువాత, అతని కుమారుడు అహజ్యా రాజయ్యాడు, మరియు యెహోరాము భార్య అతల్యా పట్టపుదేవి అయింది.

ఈ సమయములో, దేవుడు బయలు వాదాన్ని తుడిచి వేయుటకు యెహోవాను[3] పంపాడు. అతడు, ఇద్దరు రాజులను – ఇశ్రాయేలు రాజైన – యెహోరాము (యోరాము)ను మరియు యూదా రాజైన అహజ్యాను చంపుట ద్వారా అలా చేశాడు (2 రాజులు 9:14–37; 2 దినవృత్తాంతములు 22:7–9). ఆ తరువాత అతడు, మిగిలిన ఆహాబు, అహజ్యా కుటుంబస్తులను, బయలు ఆరాధకులతో కలిపి నాశనం చేశాడు (2 రాజులు 10:18–28).

అహజ్య మరణించినప్పుడు, పట్టపుదేవి అయిన అతల్యా లేచి “రాజ సంతతి” నందరిని చంపివేసింది (2 రాజులు 11:1). అంటే, ఆమె తన కుమారుడైన అహజ్యా కుమారులనందరిని చంపింది, అనగా తన మనమలందరిని చంపింది! ఒకే ఒక చిన్న బాలుడు – యెహోయాషు (యోవాషు) – యెజెబెలు కుమార్తెయైన అతల్యా, యూదా పాలకురాలయింది.

అన్యాయపు రాణియైన అతల్యా, తన తల్లియైన యెజెబెలు వలె బయలుకు సమర్పించుకొన్నది. ఆమె ఆరు సంవత్సరములు పరిపాలించినది (2 రాజులు 11:3); ఆ సమయంలో, బయలు ఆరాధనను వ్యాప్తి చెందించుటలో ఆమె ఏమి చేయగలదో అదంతా

చేసింది. ఆమె దుష్ట క్రియలలో, బయలుకు మందిరము కట్టించుట[4] ఆమె పాత్రయైయున్నది. ఆమె ఆరు సంవత్సరాల పరిపాలన అంతములో, ఆమె ప్రజలచేత చంపబడినది, యోవాషు రాజుగా చేయబడ్డాడు.

ఆహాబుతో, యెహోషాపాతు బంధుత్వము వలన యూదా మీదికి నాశనం వచ్చింది. యెజెబెలు, ఇశ్రాయేలులో బయలు వాదము వ్యాప్తించెందేలా చేసింది; అతల్యా ప్రయత్నాలతో, యెహోవా నిజ మతము తిరిగి నింపబడునట్లు బెదిరించబడినది. దేవుని ప్రజల చరిత్రలో ఈ అంధకాలములో, యెహోషాపాతు, ఆహాబుతో సంధి చేసుకొని, అవిశ్వాసిని వివాహం చేసుకొనుటవలన, అబద్ధ దేవతలను ఆరాధించుట ద్వారా యెహోవా యందలి విశ్వాసమునకు దాదాపు గ్రహణం పట్టింది.

## మన కొరకు పాఠాలు

ఎంతో కాలం క్రిందట, ఎంతో దూరములో జరిగిన ఈ సంఘటనలు మనకేదైనా ఒక సందేశము నివ్వగలవు? *మనము – యెహోషాపాతు తప్పిపోయినట్లు కాక – మన సంబంధాల ప్రాముఖ్యతను గుర్తించాలి.* మనకు వ్యాపారములోగాని, సాంఘీక జీవితములోగాని, మతములోగాని గొప్ప అవకాశాలు కలిగి యుండి యుండవచ్చును. అయినప్పటికి, మన క్రైస్తవ్యాన్ని లోకంతో రాజీ చేసుకొనుటకు, లేక అలాంటి విషయాలు జరిగే చోట ఆ స్థితిలో మనం పెట్టబడుటకు; అలాంటి అవకాశాలు, మనలను లోకముతో సంబంధం పెట్టుకొనుటకు నడిపింపకూడదు. మనం చేసే ప్రతి పని వంద సంవత్సరాల ఫలితం కలిగి ఉంటుంది! భక్తిహీనమైన సంబంధాలు పెట్టుకొనుటకు మనం తిరస్కరించాలి. మనం విశేషమైన కొన్ని ఉదాహరణలు చూద్దాము.

*లోక ప్రవర్తనను అంగీకరించుటకు నడుపు సంబంధాలను మనం తప్పించుకోవాలి.* క్రైస్తవుడు లోకమును ప్రేమించకూడదు (1 యోహాను 2:15–17), అయితే లోకమునుండి, లోకత్వము నుండి ప్రత్యేకింపబడాలి (యాకోబు 1:27; రోమీయులకు 12:1, 2). మానవులు సంఘజీవులు. మనందరికి స్నేహితులు కావాలి. మనవలెనే ఇతరులతో కలిసి ఉన్న సాంఘిక గుంపులో మనకొక ముఖ్యమైన గుర్తింపు ఉండాలని కోరుకొంటాము. సాంఘీక గుంపులో భాగస్తులమైనందుకు, సాంఘీక మరియు వస్తు రూపకమైన లాభాలను పొందు అవకాశాలను – అది ఇవ్వజూపుతుంది. అదే సమయంలో గుంపులో భాగస్తులుగా ఉండుటకు, బైబిలు సూత్రాల ద్వారా ఖండింపబడిన లోక కార్యక్రమాలలో పాలి భాగస్తులమవుతాము. అలాంటి లోక సంబంధాలు మన మీద మోపుటకు చూచు ఎలాంటి ప్రయోజనాలనైనా వాటిని మనం తప్పించుకోవాలి! స్నేహితుల లోకత్వాన్ని మనం అంగీకరించటం, దేవుని అసహ్యించుకొను వారిని మనం ప్రేమించటయే.

అబద్ధ బోధను అంగీకరించేలా చేయు సంబంధాలను మనం దూరం చేసుకోవాలి, క్రీస్తును వెంబడించు వారు సమాజములో మంచివారుగా – మర్యాదగల, గౌరవినియమైన, ప్రియమైన, దయగల, కనికరముగల, మరియు స్నేహ భావంగలవారుగా, మరియు మనం విభేధం కలిగియున్న వారితో సహితం అలా ఉండాలి. అయితే, కొన్ని సార్లు

మన పొరుగువారితో మత సంబంధమైన కార్యక్రమాలలో పాల్గొనుటను నిరాకరించాలి. ఎందుకనగా వారితో పాల్గొనుటవలన వారి అబద్ధపు బోధను లేక తప్పుడు కార్యములను ప్రోత్సాహించిన వారమవుతాము.

*అన్ని సంబంధాలు దేవుని దీవెనలు కలిగి ఉండవని మనమర్థం చేసుకోవాలి.* ఒక సమాంతర స్థితిలో, పౌలు ఇలా వ్రాశాడు,

> మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి, నీతికి దుర్నీతితో ఏమి సాంగత్యము? వెలుగునకు చీకటితో ఏమి పొత్తు? క్రీస్తునకు బెలియాలుతో ఏమి సంబంధము? అవిశ్వాసితో విశ్వాసికి పాలెక్కడిది? దేవుని ఆలయమునకు విగ్రహాములతో ఏమి పొందిక? మనము జీవముగల దేవుని ఆలయమై యున్నాము. అందుకు దేవుడీలాగు సెలవిచ్చుచున్నాడు – నేను వారిలో నివసించి సంచరింతును, నేను వారి దేవుడనై యుందును వారు నా ప్రజలైయుందురు – కావునా మీరు వారి మధ్యనుండి బయలు వెడలి ప్రత్యేకముగా ఉండుడి; అపవిత్రమైన దానిని ముట్టకుడని ప్రభువు చెప్పుచున్నాడు (2 కొరింథీయులకు 6:14–17ఎ).

ముఖ్యంగా, క్రైస్తవుడు చేయకూడని కొన్ని సంబంధాలున్నాయి! అవిశ్వాసులతో మనం కలిసికొనినట్లయితే, మనం దుష్టులకు సహాయం చేస్తాము, దేవుడు అసహ్యించుకొనేవారిని ప్రేమిస్తాము!

*ఈ జీవితములో శ్రేష్టమైన మంచి ఏది?* ఎలాగైనా, ఎట్టి తగులు బడితోనైనా పొందే సమాధానమా? లేదు! ప్రతి క్రైస్తవునికి, ప్రతి ప్రభువు సంఘ సమూహమునకు దేవుని చిత్తము నెరవేర్చుటే శ్రేష్టమైన మంచి! మానవునితో సహవాసము చేయుటకంటె, దేవునితో సహవాసము చేయుట అధిక ప్రాముఖ్యము.

జాతీయ నాయకులు చెడును నిరోధించవలసినప్పుడు, వారు రాజీ పడినప్పుడు, వారి కథలు ప్రపంచ రాజకీయ చరిత్ర పేజీలను తుడిచివేస్తాయి. 1930లలో గ్రేట్ బ్రిటన్ ప్రధాన మంత్రి అయిన, నెవిల్లి చాంబర్‌లైన్ (Neville Chamberlain), "మన కాలంలో శాంతి"ని సాధించుటకు, అడాల్ఫ్ హిట్లర్ (Adolf Hitler)తో రాజీపడుటకు ప్రయత్నించిన నాయకుడుగా ఎప్పటికీ గుర్తుండి పోతాడు. కోల్పోతున్న శాంతిని పొందుటకంటే, అతడు ఐరోపాను జయించాలన్న గురి కలిగిన దుష్టునితో సహకరించాడు. బైబిలు కాలములో "సమాధానములేని సమయములో సమాధానము, సమాధానమని" (యిర్మీయా 6:14) అరచువారికి విరోధంగా యిర్మీయా మాట్లాడాడు.

క్రైస్తవులు, పాపమునకు, సాతానుకు వ్యతిరేకంగా యుద్ధములో నిమగ్నమైయున్నారు! కాబట్టి, కొన్ని సార్లు మనం శాంతిని తిరస్కరించాలి. ప్రభువు పక్షముగా మనం మంచి పోరాటము పోరాడుట నుండి మనలను అడ్డగించు సంబంధములను తిరస్కరించుటలో మనం చిక్కులో పడకూడదు! యెహోషాపాతు చేసినట్లు "దేవుడు అసహ్యించుకొను" వారితో క్రైస్తవులు సంబంధములు చేసికొనుట ఎప్పుడూ అభినందింపబడలేదు (2 దినవృత్తాంతములు 19:2).

---

సూచనలు

[1]Edwin R. Thiele, *The Mysterious Numbers of the Hebrew Kings*, rev. ed. (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1965), 70. [2]ఒక దేశపు రాజకుమారునితో మరొక దేశపు రాజకుమార్తెను జతపరచుట వలన అనేక దేశాలు దేశాంతర వివాహాలు చేసుకొని సంబంధాలను దృఢపరచుకొన్నట్లు చరిత్రలో కనిపిస్తుంది. [3]ఈ

యెహూ, “నింషికి పుట్టిన యెహోషాపాతు కుమారుడు” (2 రాజులు 9:2; “నింషీ కుమారుడు” 2 దినవృత్తాంతములు 22:7) ఉంది ప్రవక్తయైన యెహూ, హననీ కుమారుడు అని గందరగోళ పడనవసరంలేదు (2 దినవృత్తాంతములు 19:2) యెహూ దక్షిణ రాజ్యమైన ఇశ్రాయేలుకు రాజై బయలు వాదాన్ని తుడిచిపెట్టుటకు చూచాడు. [4]2 దినవృత్తాంతములు 24:7; 2 రాజులు 11:18 చూడుము. “యెహోవా మందిరము పడగొట్టుబడి దాని సామాగ్రి బయలు గుడి కట్టుటకు వాడ బడినట్లు మనం చూడవచ్చును” (W. Shaw Caldecott and David F. Payne, “Athaliah,” in *The International Standard Bible Encyclopedia*, rev. ed., ed. Geoffrey W. Bromiley [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1979], 1:349).

# 9వ శతాబ్దపు ఇశ్రాయేలు మరియు యూదా రాజ కుటుంబికుల తరువాత వచ్చిన రాజులు మరియు అంతర్వివాహాలు

